# 20.(67)

## దా.కీ 148

పల్లవి: స్తుతించుడి యెహోవా దేవుని సూర్యచంద్రులారా పవిత్ర దూతగణ
సేనాధిపతికి ఉన్నత స్థలములలో యెహోవాను స్తుతించుడి

1. కాంతిగల నక్షత్రములారా పరమాకాశమా
ఆకాశజలమా ఆవిరి హిమమా అగ్ని తుఫానూ
మహాసముద్ర పర్వత వృక్ష మృగములు పశువులారా
ప్రశంసించుడి ఫలవృక్షములు పరమతండ్రిని
యెహోవాను స్తుతించుడి ॥స్తుతి

2. రాజులు ప్రజలు న్యాయాధిపతులు అధిపతులారా
బాలురు యౌవన కన్యక వృద్ధులు ప్రభునుతించుడి
ప్రాకు జీవులు పలువిధ పక్షులు పాడి స్తుతించుడి
ప్రశంసించుడి ప్రభావ మహిమలు పరమ తండ్రిని
యెహోవాను స్తుతించుడి ॥స్తుతి